TGTEL/25/A0348

# సందేశం టైమ్స్

జాతీయ తెలుగు దిన పత్రిక

తెలుగు పత్రికా రంగంలో నూతనంగా అడుగుపెట్టి విశేష ప్రజాదరణతో ముందుకు సాగుతున్న మన 'సందేశం టైమ్స్' తెలుగు దిన పత్రికలో పని చేయుటకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్స్ కావలెను. అలానే మండల స్థాయి రిపోర్టర్స్ కావలెను.కొత్త వారికీ అవకాశం కలదు

ఎడిటర్ : 90520 45435

PUBLISHED: TG & AP | సంపుటి : 1 | సంచిక: 31 | 24-6-2025 మంగళవారం | పేజీలు : 8 | వెల 2 /-

Published from :Adilabad, Bhadradri Kothagudem, Hanumakonda, Hyderabad, Jagtial, Jangaon, Jayashankar Bhupalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahbubnagar, Mancherial, Medak, Medchal-Malkajgiri, Mulugu, Nagarkurnool, Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Ranga Reddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, and Yadadri Bhuvanagiri.

## కాళేశ్వరం కమిషన్ కు క్యాబినెట్ మినిట్స్ - మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్

హైదరాబాద్:(సందేశం టైమ్స్) జూన్ 23: రాష్ట్రంలో కీలక పరిణామాలు జరుగుతున్న వేళ సమావేశమైన రేవంత్ మంత్రివర్గం కొన్ని కీలక నిర్ణయాలను తీసుకుంది. నాలుగు గంటలకు పైగా జరిగిన మంత్రివర్గ సమావేశంలో విధానపరమైన నిర్ణయాలు తీసుకున్నారు. కాళేశ్వరం కమిషన్ కు క్యాబినెట్ మినిట్స్ ఇవ్వాలని నిర్ణయించారు. ఈ వారంలో కమిషన్ కు సమాచారం ఇవ్వనుంది ప్రభుత్వం .

తెలంగాణ క్యాబినెట్ నిర్ణయాలు..

మంత్రివర్గంలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మీడియాకు తెలిపారు. ఈ నెల 16 న సీఎం రేవంత్ చెప్పిన మాట ప్రకారం రైతు భరోసా అమలు చేశామన్నారు. 9 రోజుల్లో 9 వేల కోట్ల రుణమాఫీ రేపటితో అమలు చేస్తున్నట్లు వెల్లడిచారు. ఇందిరమ్మ ప్రభుత్వంలోనే ఇది సాధ్యమైందన్నారు. రేపు రైతు భరోసా విజయోత్సవ సభ నిర్వహిస్తున్నామన్నారు. రైతులతో విజయోత్సవ సభ ఉంటుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మండల కేంద్రాల్లో పండుగలా నిర్వహిస్తామన్నారు.అన్ని కలెక్టరేట్లలో తెలంగాణ తల్లి ఏర్పాటు చేస్తామని మంత్రి పొంగులేటి తెలిపారు. నవంబర్ 9 వరకు ఏర్పాటు చేయాలని కేబినెట్ లో నిర్ణయం తీసుకున్నామన్నారు.

సంగారెడ్డి–చౌటుప్పల్ వరకు %===% కు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. బనకచర్ల బంకను మా ప్రభుత్వానికి రుద్దాలని బీఆర్ఎస్ చూస్తోందని ఆయన ఆరోపించారు. గోబెల్స్ ప్రచారం చేస్తోందని బీఆర్ఎస్ పై మండిపడ్డారు. బనకచర్లపై తెలంగాణ వాటాలో ఉన్న ఒక్క చుక్కను కూడా వదులుకోమని, ఎంతవరకైనా పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. బనకచర్లకు గత ప్రభుత్వంలో పునాది వేశారని, వారి తప్పును కప్పి పుచ్చుకునేందుకు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి పొంగులేటి మండిపడ్డారు.జూలై మొదటి వారంలో బనకచర్లపై ప్రజాప్రతినిధులతో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఉంటుందన్నారు. ప్రాజెక్ట్ ను అడ్డుకునేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను వివరిస్తామన్నారు. బనకచర్లపై హైలెవల్ అధికారుల కమిటీ చర్చ చేయాలని నిర్ణయం తీసుకున్నామన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి సమాచారాన్ని కమిషన్ కు అందిస్తామన్నారు.నాటి కేబినెట్ తో పాటు, సబ్ కమిటీకి సంబంధించిన పూర్తి వివరాలను కమిషన్ కు ఇవ్వాలని క్యాబినెట్ నిర్ణయం తీసుకుందని మంత్రి పొంగులేటి చెప్పారు. ఈ నెల 30వ తేదీ వరకు కమిషన్ కు వివరాలు అందిస్తామన్నారు.స్పోర్ట్స్ పాలసీకి కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. 2047 రైజింగ్ తెలంగాణ విజన్ కు మంత్రివర్గం ఆమోద ముద్ర వేసిందన్నారు. ప్రతి నెలకు రెండు సార్లు క్యాబినెట్ సమావేశం నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి పొంగులేటి వెల్లడించారు.

మంత్రివర్గ నిర్ణయాలు==ꞃ

అన్ని కలెక్టర్ కార్యాలయాల ఎదుట తెలంగాణ తల్లి విగ్రహాలు (కొత్త నమూనా) పెట్టాలని మంత్రివర్గం నిర్ణయం.

కాళేశ్వరం ప్రాజెక్టుపై బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో మంత్రివర్గ ఆమోదం ఉందా.. లేదా అనే అంశంతో పాటు పూర్తి వివరాలను ఈ నెల 30వ తేదీలోగా కమిషన్‌కు అందివ్వాలని నిర్ణయం.

అన్ని శాఖల పెండింగ్ బిల్లులపై హాట్‌హాట్‌గా చర్చ కొనసాగింది. కొత్త క్రీడా విధానానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది.



File Photo

## ఎసిబి వలలో గోల్నాకా అసిస్టెంట్ ఇంజనీర్ మనీషా



హైదరాబాద్ (సందేశం టైమ్స్) 23: జీహెచ్ఎంసీలో మరో అవినీతి తిమింగలం చిక్కింది. రూ.15 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కింది. గోల్నాకాఅసిస్టెంట్ ఇంజనీర్ మనీషా బీరూ. 15 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. బిల్లు ప్రాసెస్ చేసి పైకి పంపించడానికి రూ. 20 వేలు లంచం డిమాండ్ చేసింది గోల్నాకా అసిస్టెంట్ ఇంజనీర్ మనీషా. రూ. 5 వేలు అడ్వాన్స్ ఇచ్చి.. మిగతా రూ. 15 ఇచ్చే ముందు ఏసీబీ కి పట్టించారు బాధితులు. లంచం తీసుకుంటూ పట్టుబడిన అసిస్టెంట్ ఇంజనీర్ మనీషా ను అరెస్ట్ చేసి నాంపల్లి ఏసీబీ కోర్టులో హాజరు పరిచారు ఏసీబీ అధికారులు.

## నియోజకవర్గానికి రూ.56కోట్ల హెచ్ఎండీఏ నిధులు




భువనగిరితెలంగాణ (సందేశం టైమ్స్) 23: నియోజవర్గానికి పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రూ.75కోట్ల నిధులు రాగా, ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో రూ.56కోట్ల హెచ్ఎండీఏ నిధులు రాబట్టామని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. భువనగిరి మునిసివల్ వరిధిలో రూ.13.60 కోట్లు, మండలంలో రూ.9.50కోట్ల హెచ్ఎండీఏ నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనులకు సోమవారం భువనగిరిలో ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు.బీబీనగర్ మండలంలో రూ.16 కోట్లు, పోచంపల్లి మండలంలో రూ.16కోట్ల హెచ్ఎండీఏ నిధులతో అభివృద్ధి పనులు ప్రారంభించినట్టు తెలిపారు. మొత్తం రూ.56కోట్ల హెచ్ఎండీఏ నిధులతో నియోజకవర్గంలోని వలిగొండ మినహా మిగతా మూడు మండలాల్లోని సుమారు 125 గ్రామాలు, రెండు మునిసిపాలిటీల్లోని 50వార్డుల్లో ఏకకాలంలో అభివృద్ధి పనులు ప్రారంభమవుతాయన్నారు. పట్టణంలోని ప్రధాన రహదారులన్నింటినీ విస్తరిస్తామన్నారు. రూ.500కోట్లతో సాగునీటి కాల్వల పనులు, రూ.60కోట్లతో భువనగిరి ఖిల్లా అభివృద్ధి పనులు సాగుతుండగా, త్వరలో రూ.30కోట్లతో క్రీడా స్టేడియం పనులు ప్రారంభంకానున్నట్టు తెలిపారు. మార్కెట్ యార్డులో హమాలీల విశ్రాంత భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారు. రూ.1.95కోట్లతో పట్టణ ప్రధాన రహదారి ఫుట్‌పాత్ టైల్స్ పనులు ప్రారంభం కాగానే, శాశ్వతంగా ఆక్రమణలు తొలగించాలని అధికారులను ఆదేశించామన్నారు.

## ఉజ్జయిని మహంకాళి బోనాలకు రండి..



హైదరాబాద్, (సందేశం టైమ్స్)జూన్ 23: సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల జాతరకు హాజరు కావాలంటూ సీఎం రేవంత్ రెడ్డికి ఆహ్వానం అందింది. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు, ఆలయ అర్చకులు.. సోమవారం సీఎంను ఆయన నివాసంలో కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సీఎంకు వేద ఆశీర్వచనం అందించారు. కాగా, ఈ నెల 29న అమ్మవారి ఎదుర్కోలు కార్యక్రమం ఉండగా.. జూలై 13న మహంకాళి బోనాలు జరగనున్నాయి.

## బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకొని తీరతాం

హైదరాబాద్, (సందేశం టైమ్స్)జూన్ 23: గోదావరిపై ఏపీ తలపెట్టిన బనకచర్ల ప్రాజెక్టును వ్యతిరేకించాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. తెలంగాణ ప్రయోజనాలకు విఘాతం కలిగించే ప్రాజెక్టులను ఒప్పుకొనేది లేదని, గోదావరిలో రాష్ట్ర వాటాలో ఒక్క చుక్క నీటిని కూడా వదులుకోకూడదని తీర్మానించింది. ఈ మేరకు బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకునేందుకు చట్టపరంగా, న్యాయపరంగా అన్ని చర్యలు చేపట్టాలని, అన్ని వేదికలను ఉపయోగించుకోవాలని క్యాబినెట్ తీర్మానించిందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. సోమవారం మంత్రిమండలి సమావేశం ముగిసిన అనంతరం క్యాబినెట్ నిర్ణయాలను




ఆయన వెల్లడించారు. బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకోవాలని ఇప్పటికే కేంద్ర జలవనరుల శాఖ మంత్రిని సీఎం రేవంత్, నీటిపారుదల మంత్రి ఉత్తమ్ స్వయంగా ఢిల్లీకి వెళ్లి కలిసి విజ్ఞప్తి చేశారని ఆయన గుర్తు చేశారు. వాస్తవానికి బనకచర్లకు గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే శంకుస్థాపన జరిగిందని, దానిని అడ్డుకోలేని అసమర్థతను కప్పిపుచ్చుకునేందుకు ఇప్పుడు మసి పూసి మారేడుకాయ చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంలో మాజీ ముఖ్యమంత్రి, మాజీ మంత్రులు చేస్తున్న ఆరోపణలను ఖండిస్తున్నామన్నారు. బనకచర్లకు సంబంధించిన పూర్తి వివరాలను జూలై మొదటివారంలో రాష్ట్రంలోని ప్రజాప్రతినిధులందరికీ ప్రజెంటేషన్ ద్వారా వివరించాలని నిర్ణయించామన్నారు. గోదావరి–బనకచర్లపై ఇప్పటివరకు జరిగిన పరిణామాలు, భవిష్యత్తు కార్యాచరణకు సంబంధించి జూలై మొదటివారంలో సీఎల్పీ సమావేశం నిర్వహించాలని క్యాబినెట్ నిర్ణయించినట్లు తెలిపారు.

కరీంనగర్ (సందేశం టైమ్స్) జూన్ 23:రైతు భరోసా పథకం ద్వారా వానాకాలం సాగు కోసం పెట్టుబడి సాయాన్ని అందించే ప్రక్రియ చివరి దశకు వచ్చింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారం రాష్ట్రసచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో ముఖాముఖిగా మాట్లాడనున్నారు. మంగళవారం సాయంత్రం 6 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి జిల్లావ్యాప్తంగా ఉన్న 45 రైతు వేదికల్లో ప్రత్యక్ష ప్రసారాన్ని రైతులు వీక్షిస్తారు. ముఖ్యమంత్రితో రైతులు మాట్లాడతారు. ఇందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. ముఖ్యమంత్రితోపాటు పలువురు మంత్రులు కూడా ఈ ముఖాముఖి రైతు సదస్సులో పాల్గొననున్నారు. కార్యక్రమాన్ని పండగ వాతావరణంలో నిర్వహించేందుకు మండలస్థాయి అధికారులను నోడల్ అధికారిగా నియమించారు. ఆయా రైతు వేదికల వద్ద అన్ని ఏర్పాట్లు చేయడంతోపాటు ఈ కార్యక్రమానికి రైతులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యేలా చూసేందుకు బాధ్యతలు అప్పగించారు. కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశాల మేరకు ఇప్పటికే రైతు వేదికల్లో అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి తమ శాఖ సిబ్బంది ద్వారా రైతులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొనేలా చూస్తున్నారు.

జిల్లాలో ఇప్పటి వరకు 1,86,952 మందికి




అందిన పెట్టుబడి సాయం జిల్లాలో ఈ వానాకాలం సీజన్‌లో 2,10,904 మంది రైతులకుగాను వారి పట్టాలో ఉన్న భూమికి ఎకరానికి ఆరు వేల రూపాయల చొప్పున రైతు భరోసా సాయాన్ని ఇచ్చేందుకు 211.9 కోట్ల రూపాయలు అవసరవుతాయని గుర్తించి ఆ మేరకు కేటాయింపులు చేశారు.

# ముగిసిన తెలంగాణ కేబినెట్ భేటీ.. కీలక నిర్ణయాలివే




హైదరాబాద్:(సందేశం టైమ్స్) జూన్ 23:: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ఇవాళ(సోమవారం) కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రి మండలితో సీఎం రేవంత్‌రెడ్డి చర్చించారు. ప్రధానంగా స్థానిక సంస్థల ఎన్నికలు, బనకచర్లపై చర్చ జరిగింది. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై పీసీ ఘోష్ కమిషన్ రాష్ట్ర ప్రభుత్వానికి రాసిన లేఖపై కేబినెట్‌లో సుదీర్ఘంగా చర్చించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌కి గత కేసీఆర్ ప్రభుత్వంలో మంత్రివర్గ ఆమోదం ఉందా లేదా అనే అంశంతో పాటు పూర్తి వివరాలను ఈ నెల 30వ తేదీలోగా కమిషన్‌కి అందివ్వాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది పీసీ ఘోష్ కమిషన్‌కు మినిట్స్‌తో కూడిన పూర్తి నివేదిక ఇవ్వాలని తెలంగాణ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. అలాగే స్పోర్ట్స్ పాలసీని కేబినెట్ ఆమోదించింది. రేపు(మంగళవారం) తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా రైతు భరోసా విజయోత్సవ సభలు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన 9 లక్షల ఫిర్యాదులను స్పెషల్ డ్రైవ్ ద్వారా క్లియర్ చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. కాగా, మంత్రివర్గ సమావేశానికి కొత్తగా బాధ్యతలు చేపట్టిన మంత్రులు వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరి హాజ రయ్యారు .అంతకుముందు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉజ్జయినీ మహంకాళి బోనాల ఉత్సవాల ఆహ్వాన పత్రికని మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఉజ్జయినీ మహంకాళి ఆలయ అర్చకులు ఆశీర్వచనం అందించారు. జూలై 13వ తేదీన సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి బోనాలు జరుగనున్నాయి.

## కాళేశ్వరంపై మా నిర్ణయమిదే..
### రాజాసింగ్ హాట్ కామెంట్స్



హైదరాబాద్:(సందేశం టైమ్స్) జూన్ 23: బీఆర్ఎస్ నేతలకు బీజేపీ గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో జరిగిన అవినీతిపై కేంద్రమంత్రి బండి సంజయ్ ఆధారాలతో సహా బయటపెట్టగానే గులాబీ పార్టీ నాయకులు అవాకులు చెవాకులు పేలుతున్నారని మండిపడ్డారు. బండి సంజయ్‌పై బీఆర్ఎస్ నేతలు చేస్తున్న వ్యాఖ్యలను తాను ఖండిస్తున్నానని అన్నారు. ఇవాళ(సోమవారం) ఎమ్మెల్యే రాజాసింగ్ ఓ ప్రకటన విడుదల చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ముమ్మాటికీ అవినీతి ప్రాజెక్టేనని ఆయన ఆరోపించారు.అందులో బీజేపీది, తమ నేతలది ఒకే అభిప్రాయమని రాజాసింగ్ స్పష్టం చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ చెప్పినట్లుగా కాళేశ్వరం ప్రాజెక్ట్‌ని ఏటీఎం లాగా బీఆర్ఎస్ నేతలు వాడుకున్నది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై ప్రధాని మోదీ, అమిత్ షా, జేపీ నడ్డా చెప్పిన మాటలే తమ స్టాండ్ అని ప్రకటించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై బీఆర్ఎస్ నేతల వ్యాఖ్యలు విడ్డూరంగా ఉన్నాయని ఎద్దేవా చేశారు. రూ.38 వేల కోట్లతో పూర్తయ్యే ఈ ప్రాజెక్ట్‌ని రీడిజైన్ పేరుతో రూ.1.20 లక్షల కోట్లు పెంచలేదా అని నిలదీశారు. ఆనాడు స్వయం ప్రకటిత ఇంజనీర్‌గా అవతారం ఎత్తి కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్ట్‌ని చేపడితే.. ఈనాడు కేటీఆర్ ఎన్డీఎస్ఏ కంటే తానే తెలివైన మేధావిగా ప్రవర్తించడం సిగ్గుచేటని రాజాసింగ్ విమర్శించారు.

## మాడల్‌గా ఉర్దూ ఘర్



మహబూబ్‌నగర్ (సందేశం టైమ్స్) జూన్ 23: మహబూబ్‌నగర్‌లో ఉర్దూఘర్ తెలంగాణలోనే ఒక మాడల్‌గా నిలువనుందని, దీనిని రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్‌అలీ అన్నారు. జిల్లా కేంద్రంలో ఉర్దూ ఘర్ భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి, పలువురు కార్పొరేషన్ల చైర్మన్లతో కలిసి షబ్బీర్‌అలీ సోమవారం శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మహబూబ్‌నగర్‌లో అధునాతమైన ఉర్దూ ఘర్ నిర్మాణం అవుతుండటం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వం నుంచి నిధులు తేవాలంటే చాలా కష్టమని, హిమాలయ పర్వతంలోని అంచువరకు ఎక్కొచ్చుగాని ప్రభుత్వం నుంచి డబ్బులు తేవడం కష్టమని అన్నారు. ఇది తన అనుభవపూర్వకంగా చెబుతున్నానని తెలిపారు. అభివృద్ధి పనుల కోసం రూ.50 కోట్లు, అందులో రూ.15 కోట్లతో ఉర్దూ ఘర్ నిర్మిస్తున్నందుకు అభినందిస్తున్నట్లు చెప్పారు. అందుకు స్థానిక ఎమ్మెల్యే శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ కృషి ఎంతో ఉందన్నారు. పదో తరగతి వరకు చాలా మంది మైనారిటీ విద్యార్థులు ఉర్దూ తీసుకోవడం లేదన్నారు. దీంతో కళాశాలల్లో ఉర్దూ చదివే విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందన్నారు. తెలంగాణలో సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో కులగణన చేపట్టడం చారిత్రాత్మకమన్నారు. ముస్లీం మైనారిటీల జ నాభా 12.58 శాతంగా ఉన్నట్లు తెలిపారు. ఎవరిది ఎంత జనాభా ఉందో వారికి అంత ప్రాతినిధ్యం నినాదాంతో ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే యెన్నం ఉర్దూలో మాట్లాడి ఆకట్టుకున్నారు. ఈ రోజు మహబూబ్‌నగర్‌లో చరిత్రలో మరుపురాని రోజు అని, ఎన్నో ఏళ్ల నుంచి ఉర్దూ ఘర్ నిర్మించుకోవాలనే కల నెరవేరుతుందని చెప్పారు. చదువును మన జీవితంలో భాగం చేసుకోవాలని, చదువుతో బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు. ఈ ఉర్దూ ఘర్ మనలోని ఐక్యతకు చిహ్నామన్నారు. ఐదు అంతస్తులలో సమావేశ మందిరాలు, కల్చరర్, రీసెర్చ్ సెంటర్, లైబ్రరీ ఏర్పాటు, దూరప్రాంతాల నుంచి వచ్చే అతిథుల కోసం ఏర్పాట్లు, భోజనశాల ఉంటాయని చెప్పారు.

## స్థానిక సంస్థల ఎన్నికలపై తీర్పు రిజర్వ్




హైదరాబాద(సందేశం టైమ్స్) జూన్ 23: స్థానిక సంస్థల ఎన్నికల పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు ఇవాళ(సోమవారం) విచారణ జరిపింది. ఆరు నెలల తర్వాత స్థానిక సంస్థల ఎన్నికల కేసు విచారణకు వచ్చింది. ఈ సందర్భంగా ప్రభుత్వం తరపున న్యాయవాదులు తమ వాదనలను కోర్టుకు వినిపించారు. ఎన్ని రోజుల్లో ప్రభుత్వం ఈ ఎన్నికలు నిర్వహిస్తుందో చెప్పాలని హైకోర్టు పిటీషనర్లను ప్రశ్నించింది. గత ఫిబ్రవరిలోనే ఎన్నికలు నిర్వహిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని.. ఎందుకు ఎన్నికలు నిర్వహించలేదని న్యాయస్థానం నిలదీసింది. తెలంగాణ రాష్ట్రంలో కులగణన సర్వే ఇంకా పూర్తి అవ్వలేదని కొంత సమయం కావాలని కోర్టుని ప్రభుత్వం కోరింది.ఎన్నికలు నిర్వహించడానికి మరో 60 రోజులు సమయం కావాలని ఎలక్షన్ కమిషన్ అడిగింది. ఎన్నికలైనా పెట్టాలని లేదా పాత సర్పంచ్‌లనే కొనసాగించాలని పిటీషనర్లు వాదనలు వినిపించారు. ఆరు నెలల్లో ఎన్నికలు పూర్తి చేయాలనే నిబంధన ఉందని.. కానీ ప్రభుత్వం ఈ ఎన్నికలు నిర్వహించలేదని పిటీషనర్లు వాదనలు వినిపించారు.

## అవినీతి సొమ్ముతో విదేశాల్లో 'చానళ్లు'
### వాటితో కాంగ్రెస్ సర్కారుపై దుష్ప్రచారం: సీతక్క



(సందేశం టైమ్స్)జూన్ 23:దుబాయ్ సహా విదేశాల్లో పెద్ద సంఖ్యలో సోషల్ మీడియా చానళ్లను నెలకొల్పిన బీఆర్ఎస్.. అబద్ధాలను ప్రచారం చేస్తూ తెలంగాణలో కాంగ్రెస్ సర్కారును అప్రతిష్ఠ పాలు చేస్తోందని మంత్రి సీతక్క మండిపడ్డారు. అవినీతి సొమ్ముతో విచ్చలవిడిగా ఏర్పాటు చేసిన చానళ్లతో కేటీఆర్ రేయింబవళ్లు అసత్య ప్రచారం చేసన్తా ప్రజలను మభ్యపెడుతున్నారని అన్నారు. దుబాయ్ పర్యటనలో ఉన్న సీతక్క అక్కడ తనను కలిసిన కాంగ్రెస్ కార్యకర్తలతో మాట్లాడారు. కేవలం అబద్ధాలను నమ్మి బీఆర్ఎన్ రాజకీయాలను నడుపుతోందని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో కేటీఆర్ అబద్ధాల ఎ.ా ్య క్టరీ ని నడుపుతున్నారని ధ్వజమెత్తారు. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఏ రాష్ట్రంలో లేని విధంగా అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతోందని చెప్పాడు. వాటిని ప్రజా క్షేత్రంలోకి తీసుకెళ్లి ప్రచారం చేయడంలో పార్టీ యంత్రాంగం క్రియాశీలంగా వ్యవహరించాలని కోరారు. కేరళలో కాంగ్రెస్ పరిశీలకురాలిగా సీతక్క చేసిన కృషిని అభినందిస్తూ కేరళ కాంగ్రెసకు చెందిన ప్రవాసీ అభిమానులు ఆమెను సత్కరించారు.

# ధరలేక.. కోయలేక..

## మ్యాంగోనగర్ మండీలో మామిడికాయల నిల్వలు
## మామిడి రైతు వెతలు ఇన్నన్నికావయ్యా..



రామచంద్రాపురం,(సందేశం టైమ్స్)జూన్ 23: మునుపెన్నడూలేని విధంగా మామిడి రైతులు దిగాలు పడుతున్నారు. గిట్టుబాటు ధర లేక నష్టాలబాట పట్టారు. మండలంలో 4,500 ఎకరాల్లో తోటలున్నాయి. దాదాపు 1,500మంది రైతులు ఈ పంటపై ఆధారపడ్డారు. 30 ఏళ్ల క్రితం వరకు పైసా పెట్టుబడిలేకుండా ఏడాదికోమారు లాభాలు ఆర్జించేవారు. ఐదేళ్లుగా సాగు నిర్వహణ భారం పెరిగింది. ఎకరా సాగుకు రూ.25వేల నుంచి రూ.30వేల వరకు ఖర్చవుతోంది. ప్రస్తుతం టన్ను రూ.4వేలకు అమ్మినా పెట్టుబడి రాని పరిస్థితి. మరోపక్క కూలీలు దొరకడంలేదు. పొరుగు మండలాల నుంచి రప్పిస్తున్నారు. ఏదో బాధపడి కోయించినా రవాణా తలనొప్పిగా తయారైంది. ట్రాక్టర్‌లో రెండున్నర టన్నుల కాయలు మాత్రమే తరలించే వీలుంది. రవాణా, కూలీలు, ఇతర ఖర్చులు కలిపి రూ.11వేలు అవుతున్నాయి. వ్యయప్రయాసలకోర్చి తరలించినా జ్యూస్ ఫ్యాక్టరీ వద్ద రెండు మూడు రోజులు నిరీక్షణ తప్పడంలేదు. దీనికితోడు ట్రాక్టర్‌కు రోజు వెయిటింగ్ ఛార్జీ రూ.2వేల నుంచి రూ.3వేలు ఇవ్వాల్సి వస్తోంది. ఈలోగా కాయ పక్వానికి వచ్చి ట్రాక్టరులోనే మాగిపోతున్న పరిస్థితి దాపురిస్తోంది. ఇన్ని వెతలు పడలేక కొందరు రైతులు కాయలు కోయకుండా వదిలేస్తున్నారు. ప్రస్తుతం మండలంలో దాదాపు 3వేల ఎకరాల పంట ఇలాగే చెట్లపై ఉండిపోయింది. రామచంద్రపురానికి చెందిన బొడ్డు దొరస్వామినాయుడు తిరుచానూరు మండీలో కొంత పైకం తీసుకున్న పాపానికి రెండున్నర టన్నుల పంట తరలించారు. ఇతనికి రూ.9,994 బిల్లు వేసి, రూ.1,294 తిరిగి చెల్లించాలని చెప్పడంతో ఆయన తెల్లబోయారు. మరో రైతు పెద్దబ్బనాయుడు తన 18ఎకరాల తోటలో కాయల్ని కోయకుండా వదిలేశారు. ఏటేటా ఈ కష్టాలు భరించలేక తనతోపాటు 12మంది గంగిరెడ్డిపల్లిలో 60 లేత మామిడిచెట్లను నరికేశారని భాస్కర్‌నాయుడు అనే రైతు ఆవేదనతో చెప్పారు.

# శ్రీశైలం దేవస్థానంలో ఇద్దరు ఉద్యోగులపై సస్పెన్షన్ వేటు.. ఎందుకంటే..




నంద్యాల(సందేశం టైమ్స్)జూన్ 23: శ్రీశైలం దేవస్థానంలో ఇద్దరు ఉద్యోగులపై సస్పెన్షన్ వేటు పడింది. శ్రీశైలం దేవస్థానం క్యాషియర్ బీ. శ్రీనివాసులు, జూనియర్ అసిస్టెంట్ మంజనాథ్‌ని సస్పెండ్ చేస్తూ ఆలయ ఈఓ శ్రీనివాసరావు ఉత్తర్వులు జారీ చేశారు. గత నెల 27వ తేదీన చంద్రావతి కల్యాణ మండపంలో జరిగిన హుండీ లెక్కింపులో ఉద్యోగులు అలసత్వం ప్రదర్శించడంతో ఈ చర్యలు చేపట్టారు. హుండీ కౌంటింగ్ సమయంలో విధుల పట్ల నిర్లక్ష్యం వహించారని విచారణలో తేలడంతో ఇద్దరు ఉద్యోగులని సస్పెండ్ చేశామని ఈఓ శ్రీనివాసరావు తెలిపారు. హుండీ కౌంటింగ్ చేసేందుకు తెచ్చిన చిల్లర నాణాలు గల సంచులను లెక్కించకుండా అక్కడే వదిలేసి సిబ్బంది వెళ్లిపోయారని ఆలయ ఈఓ శ్రీనివాసరావు అన్నారు. సెక్యూరిటీ సిబ్బంది హుండీల్లోని నాణాలు గల బ్యాగులను క్యాషియర్‌కు అప్పగించారని ఈఓ శ్రీనివాసరావు చెప్పారు. అయితే చిల్లరను క్యాషియర్ కౌంటర్ రూములో భద్రపరచడంపై భక్తుల నుంచి పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. క్యాషియర్ కౌంటర్ రూమ్‌లో హుండీల్లోని కాయిన్లను ఉంచడంపై పలువురు భక్తులు ఫిర్యాదులు చేయడంతో ఈ బాగోతం బయటపడింది. ఇటీవల సాధారణ బదిలీల్లో జూనియర్ అసిస్టెంట్ మంజూనాథ్‌ని కాణిపాకం ఆలయానికి దేవాదాయ శాఖ అధికారులు బదిలీ చేశారు. కాణిపాకం ఆలయ ఈఓకు మంజునాథ్ సస్పెండ్ కాపీలు పంపించి సస్పెన్షన్ అమలు చేయాలని శ్రీశైలం ఈఓ శ్రీనివాసరావు కోరారు.

# రాములోరి స్థలంపై కన్ను..

## రామాలయానికి చెందిన స్థలం
## చాట్రాయిలోరూ.కోటి విలువైన స్థలం కైంకర్యానికి ప్రయత్నం
## తహసీల్దార్‌కు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు ఫిర్యాదు



చాట్రాయి(సందేశం టైమ్స్) జూన్ 23:చాట్రాయి శ్రీరామచంద్రస్వామి ఆలయానికి చెందిన రూ.కోటి విలువైన స్థలాన్ని కొందరు కైంకర్యం చేయడానికి ప్రయత్నిస్తున్నారని, దీనిని నిరోధించి దేవుడి ఆస్తిని కాపాడాలని కోరుతూ తహసీల్దార్ ఈశ్వరరావుకు ఆయల కమిటీ సభ్యులు, గ్రామస్థులు వినతిపత్రం అందజేశారు. 60 ఏళ్ల క్రితం ఓదాత సర్వే నెంబరు 264లో ఆలయ పూజారి నివా సం కోసం ఐదు సెంట్ల స్థలాన్ని విరాళంగా ఇచ్చారని, చాట్రాయి సెంటర్‌లో ఉన్న ఈ స్థలం ప్రస్తుతం సుమారు రూ.కోటి విలువ పలుకుతోందన్నారు. ఈ స్థలాన్ని ఇదే గ్రామానికి చెందిన కొంతమంది కాజేయాలని ప్రయత్నిస్తున్నారన్నారు. రెవెన్యూ రికార్డుల్లో ఈ స్థలం గ్రామ కంఠంగా నమోదై ఉన్నందున ఎన్‌వోసీ ఇవ్వవద్దని కోరారు. తహసీల్దార్ స్పందిస్తూ ఆలయానికి చెందిన స్థలం అన్యా క్రాంతం కాకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆ స్థలంలో 'ఇది శ్రీరామచంద్రస్వామి ఆలయానికి చెందినది, అతిక్రమిస్తే శిక్షార్హులు' అని బోర్డు ఏర్పాటు చేయాలని సూచించారు. తహసీల్దార్‌ను కలిసిన వారిలో మాజీ ఎంపీటీసీ అంబటి సత్యనారాయణ, బండి శ్రీని వాసరెడ్డి, కమ్ముల కొండలరావు, నెల్లూరి శ్రీనివాసరావు, పసుపులేటి సత్యనారాయణ, శ్రీరాము ల సత్యనారాయణ, తోటకూర వెంకటేశ్వరరావు, సవిరి దుర్గాప్రసాద్, శివశంకర్ పాల్గొన్నారు.

# కోర్టు భవనాలు నిర్మించాలి

## జస్టిస్ రవినికలిసిన కొత్తవలస బార్‌అసోసియేషన్ సభ్యులు:



కొత్తవలస,(సందేశం టైమ్స్) జూన్ 23:కొత్తవలస కోర్టుకు సంబంధించి నూతన భవనాలను నిర్మించేందుకు సహకరించాలని స్థానిక న్యాయవాద సంఘం సభ్యులు కోరారు. విజయనగరంలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చీమలపాటి రవిని న్యాయవాదసంఘం అధ్యక్షురాలు డీవీఎల్ దేవితోపాటుసభ్యులు కలిశారు. ఈసందర్భంగా వారు మా ట్లాడుతూ కొత్తవలస కోర్టుకు సంబంధించిన భవనాలు శిథిలావస్థకు చేరుకోవడంతో ప్రస్తుతం న్యాయాధికారికి కేటాయించిన నివాస భవనంలో మూడేళ్లుగా కోర్టు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇక్కడ కోర్టుకు 1999లో నిర్మించిన భవనాలు శిథిలావ స్థకు చేరడంతో వెంటనే ఖాళీ చేయాలని ఆర్అండ్‌బీ అధికారులు నివేదిక ఇచ్చారని చెప్పారు. దీంతో కోర్టుకు నూతన భవనాలను నిర్మించేందుకు నిధులు మంజూరుకోసం కృషి చేయాలని కోరగా న్యాయమూర్తి జస్టిస్ రవి సానుకూలంగా స్పందించారు. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రధాన న్యాయమూర్తి దృష్టికి తీసుకెళ్లి రాష్ట్రప్రభుత్వం నిధులు మంజూరుచేసే విధంగా కృషిచేస్తానని తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాదులు డీఎన్ రాజు, ఎంవీఎస్ గిరిబాబు, సీహెచ్‌ఆర్ ప్రసాద్, నందిపల్లి శ్రీరామమూర్తి,సత్యనారాయణ, వై.గణేష్‌నాయుడు, జి.మహేంద్ర, ఎన్.శ్రీరామమూర్తి పాల్గొన్నారు.

# సీబీఎం స్కూలు స్థల వివాదంలో మరో మలుపు

- ♦ సీబీఎం పాఠశాల ముందు ఆందోళన చేస్తున్న ప్రజాసంఘాల నాయకులు
- ♦ సీబీఎం స్కూలు స్థల వివాదంలో
- ♦ మరో మలుపు
- ♦ భూమి పూజ నిర్వహించిన కొనుగోలుదారు
- ♦ హైస్కూలు ముందు ధర్నా చేసిన ప్రజాసంఘాలు



బొబ్బిలి(సందేశం టైమ్స్)జూన్ 23: బొబ్బిలి పట్టణ పరిధిలోని సీబీఎం బాలికల హైస్కూలు స్థల వివాదం మరో మలుపు తిరిగింది. కోర్టు కేసు నడుస్తున్న భూమిలో పట్టణానికి చెందిన తూముల భాస్కరరావు, కార్తీక్ తదితరులు భూమి పూజ చేయడం ఏమిటని స్థానికులు, ప్రజా సంఘాల నాయకులు ఆందోళనకు దిగారు. వారి వివరాల మేరకు..వందేళ్లకు పైగా చరిత్ర కలిగిన సీబీఎం బాలికల హైస్కూల్‌ను ఈ విద్యాసంవత్సరం నుంచి పూర్తిగా ఎత్తివేశారు. అక్కడి విద్యార్థులందరినీ వేరే చోటుకు తరలించారు. కార్యాలయంలో ఒక్క హెచ్‌ఎం మాత్రమే పనిచేస్తున్నారు. తనను వేరే స్కూలుకు డెప్యుటేషన్‌పై నియమించాలని ఆమె విద్యాశాఖాధికారులకు దరఖాస్తు చేసుకున్నారు. ఈ తరుణంలో శనివారం తూముల భాస్కరరావు, కార్తీక్ అక్కడ భూమి పూజ చేస్తున్న విషయం తెలుసుకున్న ప్రజా సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. జనసేన నాయకుడు పాలూరు బాబు, ఏఐవైఎఫ్, ఏఐఎస్‌ఎఫ్ నాయకులు కోట అప్పన్న, రవికుమార్, ఎంఆర్‌పీఎస్ నాయకుడు కాగాన సునీల్‌కుమార్, సీబీఎస్‌సీ సంఘంలోని కమిటీ సభ్యులు అదృష్టకుమార్, గొంటి వేణు తదితరులు కలిసి స్కూలు ముందు ధర్నా చేశారు. కోర్టులో కేసు ఉండగా భూమిపూజ చేయడం కోర్టు ధిక్కారమవుతుందని అన్నారు. చారిత్రాత్మకమైన ఈ సొత్తు ఏ ఒక్కరిదో కాదని, బొబ్బిలి ప్రజల ఆస్తి అని, దీంతో స్థానికులకు ప్రత్యేక ఆత్మీయానుబంధం ఉందన్నారు. జేసీ ఉత్తర్వులకు భిన్నంగా, కోర్టుధిక్కారణకు పాల్పడుతూ అక్రమ కట్టడాలకు పూనుకుంటే అడ్డుకుంటామని హెచ్చరించారు.

# దుకాణాల ఎదుట తొలగని రేకులు



కొత్తచెరువు(సందేశం టైమ్స్) జూన్ 23: మండల కేంద్రంలోని నాలుగు రోడ్ల కూడలికి ఇరువైపులా ఉన్న ఆర్‌అండ్‌బీ స్థలాలలో నిర్మించిన అక్రమ కట్టడాలను తొలగించు కునేం దుకు రెవెన్యూ, ఆర్‌అండ్‌బీ, పంచాయ తీ అధికారులు మార్కింగ్ ఇచ్చారు. ఆ మార్కింగ్ కూడా పుట్టపర్తి రహదారి లో ఒక్కొక్కరికి ఒకరకంగా మార్కింగ్ ఇచ్చారనే ఆరోపణలు ఉన్నాయి. ఇదిలాఉండగా బుక్కపట్నం రహదారి కి ఇరువైపులా ఉన్న అక్రమ నిర్మా ణా ల తొలగింపు కోసం కూడా మార్కింగ్ ఇచ్చారు. అయితే ఇప్పటి వరకు అక్రమ నిర్మాణంలో భాగంగా దుకాణాల ఎదుట వేసిన రేకులను కూడా తొలగించుకోకపోవడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడు తోంది. అలాగే ఇటీవల గ్రామపం చాయతీకి చెందిన షాపింగ్ కాంప్లెక్ గదులకు పంచాయతీ అధికారులు బహిరంగ వేలం పాట నిర్వహించారు. పంచా యతీ నిబంధనల ప్రకారం... వ్యాపార గదుల ను వేలం పాటలో దక్కిం చుకున్న వారు తమ షాపుల ఎదుట ఇతరులకు బాడుగకు ఇవ్వరాదు. ఎవరైనా ని బంధనలకు విరుద్ధంగా షాపుల ఎదుట బాడుగలకు ఇస్తే వారి గదుల వేలం సైతం రద్దు చేస్తామని తెలిపారు.

TGTEL/25/A0348 TITLE: Sandhesham Times 3-82,Ananthagiri, Singavaram, SURYAPET, Telangana,508 206 Gmail : sandeshamtimes@gmail.com Website:https://sandeshamtimes.com Publisher Press (Name & Address) SUNDAY PRINTING PRESS 3-4297,SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADHESH-522 006